క్లుప్తంగా

వాహనాల తనిఖీ


కారును తనిఖీ చేస్తున్న పోలీసులు

వాజేడు : మండల పరిధిలోని పాయబాటలు గ్రామం వద్ద జాతీయ రహదారిపై స్థానిక ఎస్సై వెంకటేశ్వర్‌రావు ఆధ్వర్యంలో సివిల్, సీఆర్పీఎఫ్ పోలీసులు మంగళవారం వాహనాల తనిఖీ నిర్వహించారు. జాతీయ రహదారిపై వచ్చి వెళ్లే ప్రతీ వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు అందులో ప్రయాణికులు తీసుకువెళ్తున్న బ్యాగులను సైతం సోదాలు చేశారు.

నియామకం


జయపాల్‌రెడ్డి

ఎస్ఎస్ తాడ్వాయి : బీజేపీ మండల ఉపాధ్యక్షుడిగా అలేటి జయపాల్‌రెడ్డిని పార్టీ జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్‌రెడ్డి మంగళవారం నియమించారు. ఈ సందర్భంగా జయపాల్‌రెడ్డి మాట్లాడుతూ.. మండలంలో బీజేపీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. మండల నాయకులు, కార్యకర్తల సమన్వయంతో ముందుకెళ్తానని అన్నారు. తనపై నమ్మకంతో మండల ఉపాధ్యక్షుడిగా నియమించిన జిల్లా అధ్యక్షుడు, బీజేపీ నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా ప్రహ్లాద్, మల్లెల రాంబాబుకు కృతజ్ఞతలు తెలిపారు.

బైక్ ర్యాలీ


బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న ఆదివాసీలు

వాజేడు : ఏజెన్సీ ప్రాంతంలో జీఓ 3ను చట్టం చేయాలని కోరుతూ ఆదివాసీ సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం మండలంలో మోటార్ సైకిల్ ర్యాలీ నిర్వహించి నినాదాలు చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో 100 శాతం రిజర్వేషన్‌తో ఆదివాసీలకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలన్నారు.

'అమృత్ వాటిక' మట్టి సేకరణ

కన్నాయిగూడెం : అమృత్ వాటిక నిర్మాణానికి మట్టి సేకరణ చేపట్టడం గొప్పదని బీజేపీ గిరిజన మోర్చా జిల్లా అధికార ప్రతినిధి తాటి కృష్ణ అన్నారు. ఈ సందర్భంగా మంగళవారం గూర్రేవులలో మట్టి సేకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఢిల్లీలో నిర్మిస్తున్న అమృత్ వాటికకు రాష్ట్రవ్యాప్తంగా ప్రతీ గ్రామంలోని పవిత్ర ప్రదేశం నుంచి మట్టిని సేకరిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కావిరి సంతోష్, మహిళా అధ్యక్షురాలు చిడెం సంగీత, ఆకుతోట దుర్గ ప్రసాద్, కోరుకొప్పుల దీపక్‌రాజు ,శంకరయ్య, చంద మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యశిబిరం


రోగులను పరీక్షిస్తున్న వైద్యులు

వాజేడు : మండలంలోని బొల్లారం, బిజినేపల్లి గ్రామాల్లో మంగళవారం వైద్యాధికారి జ్ఞానస ఆధ్వర్యంలో సిబ్బంది ర్యాపిడ్ ఫీవర్ సర్వే నిర్వహించారు. జ్వరాలతో బాధపడుతున్న వారిని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి పరీక్షల నిమిత్తం పంపించారు. ఆయా గ్రామాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి, రోగులు, గర్భిణులు, బాలింతలు, క్షయ వ్యాధిగ్రస్తులను మందులు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె గ్రామస్తులతో మాట్లాడుతూ.. కాచి చల్లార్చిన నీటిని తాగాలని, దోమ తెరలను వాడాలని, కాల్వలో నీరు నిల్వ లేకుండా తొలగించాలని, డ్రమ్ములపై మూతలు పెట్టుకోవాలని తెలిపారు. అనంతరం అవగాహన కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను గ్రామస్తులకు పంపిణీ చేశారు. కోటిరెడ్డి, స్రవంతి, రాజేశ్వరి ఉన్నారు.

పట్టపగలే ఇంట్లో చోరీ



ఏటూరునాగారం : మండలంలోని శంకరాజుపల్లి గ్రామంలో పట్టపగలే దొంగలు ఇంట్లో చొరబడి బీభత్సం సృష్టించిన సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. ఆ గ్రామానికి చెందిన ఆత్కూరి రాంబాబు అనే రైతు తన అవసర నిమిత్తం ఏటూరునాగారం గ్రామానికి రాగా అతని భార్య కూతురు చేను దగ్గరికి వెళ్లారు. విషయాన్ని గమనించిన కొంతమంది దొంగలు ఇంట్లో చొరబడి రూ. 7,800ల నగదు, 25 తులాల వెండి పట్టీలు దొంగలించారు. అయితే ఇద్దరు వ్యక్తులు మాస్కులు ధరించి ఇంటిలో చొరబడ్డట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. అంతేకాకుండా కత్తి చూపించి బెదిరించారన్నారు. విషయాన్ని గమనించిన రైతు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

క్రీడలతో మానసికోల్లాసం

జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ

ఏటూరునాగారం: క్రీడలతో మానసికోల్లాసంతో పాటు దేహదారుఢ్యం కలుగుతుందని, బాలబాలికలు ఆటలపై దృష్టి సారించాలని జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ అన్నారు. మండల కేంద్రంలోని జెడ్పీహెచ్ఎస్‌లో 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడా పోటీలను మంగళవారం నిర్వహించారు. ఈ క్రీడాపోటీలను జెడ్పీ కోఆప్షన్ సభ్యురాలు వలియాబీ విద్యాశాఖ జిల్లా కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి, డీసీఈబీ సెక్రటరీ విజయమ్మలతో కలిసి ప్రారంభించారు. ముందుగా విద్యార్థులను పరిచయం చేసుకున్న అనంతరం నిర్వహించిన సమావేశంలో వలియాబీ మాట్లాడారు. క్రీడలపై ప్రతిఒక్కరూ మక్కువ చూపాలన్నారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని సూచించారు.

1600 మంది హాజరు..

ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలను 9 మండలాలకు చెందిన 1600 మంది క్రీడాకారులతో ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలను నిర్వహిస్తున్నట్లు విద్యాశాఖ జిల్లా మానిటరింగ్ అధికారి బద్దం సుదర్శన్‌రెడ్డి తెలిపారు. అన్ని మండలాల నుంచి క్రీడాకారులు వచ్చారని వారికి సౌకర్యాలు కల్పించామన్నారు. ఈ క్రీడలు నేటితో ముగుస్తాయని వివరించారు. మండలాల నుంచి ఎంపికైన క్రీడాకారులను జిల్లా టీంగా ప్రకటిస్తామన్నారు. డీఆర్‌ఓ నరేందర్, ప్రధానోపాధ్యాయులు వాసం వరప్రసాద్, మల్లయ్య, ఎస్‌జీఎఫ్ సెక్రటరీ మధన్‌మోహన్, ఐటీడీఏ స్పోర్ట్స్ ఆఫీసర్ ఆదినారాయణ, పీడీలు, పీఈటీలు స్వరూప, రమేష్, వెంకన్న, శ్రీనివాస్, బాలరాజు, రవి, మల్లయ్య, వేణు, లక్ష్మణ్ పాల్గొన్నారు.


వాలీబాల్ ఆటను ప్రారంభిస్తున్న డీసీఈబీ విజయమ్మ


క్రీడాకారులనుద్దేశించి మాట్లాడుతున్న వలియాబీ


కబడ్డీ ఆడుతున్న క్రీడాకారులు

సొమ్మసిల్లిపడిపోయిన విద్యార్థిని..



స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జిల్లా స్థాయి క్రీడాపోటీలకు హాజరైన ములుగుకు చెందిన విద్యార్థిని అక్షిత ఎండలో ఎక్కువ సమయం నిలబడడంతో సొమ్మసిల్లి పడిపోయింది. దీంతో పీఈటీలు, ఉపాధ్యాయులు ఆమెను టెంట్ కిందకు తీసుకువచ్చి సపర్యాలు చేశారు. జిల్లా స్థాయి క్రీడా పోటీలు జరుగుతున్నప్పటికీ విద్యార్థులకు సరైన భోజనం, తాగునీరు, వైద్య సౌకర్యాలు అందడం లేదని క్రీడాకారులు వాపోతున్నారు. ఈ విషయంపై స్పందించిన జిల్లా మానటరింగ్ అధికారి బద్దం సుదర్శన్‌రెడ్డి వెంటనే వైద్య సిబ్బందిని పిలిపించి విద్యార్థులకు కావాల్సిన వైద్య సేవలు అందించాలని కోరారు.

పార్టీ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

● ఎమ్మెల్యే సీతక్క


పార్టీలో చేరిన వారికి కండువా కప్పి ఆహ్వానిస్తున్న సీతక్క

ములుగు : రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు, నాయకులు పని చేయాలని ఎమ్మెల్యే సీతక్క అన్నారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెంకటాపురం(ఎం) మండలంలోని చత్రుప్పులపల్లి, లక్ష్మీదేవిపేట, నర్సింగాపూర్ గ్రామాలకు చెందిన పలువురు మంగళవారం కాంగ్రెస్‌లో చేరగా వారికి కండువా కప్పి సీతక్క పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మల్లాడి రాంరెడ్డి, బానోత్ రవిచందర్, బైరెడ్డి భగవాన్‌రెడ్డి బండి శ్రీనివాస్, కోడూరి శ్రీనివాస్ ఉన్నారు. అలాగే ములుగు మండలంలోని రామచంద్రాపూర్,సర్వాపూర్ గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, వార్డు సభ్యులు పార్టీలో చేరారు. ఆయా కార్యక్రమాల్లో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ములుగు రూరల్ : గోవిందరావుపేట మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో వివిధ పార్టీల నాయకులు మంగళవారం కాంగ్రెస్‌లో చేరగా వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ అధికారంలో వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలను అమలు చేస్తుందని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాగేందర్‌రావు, శ్రీకాంత్, సోమయ్య పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి పరామర్శ

గోవిందరావుపేట మండలానికి చెందిన ఇమ్మడి రాజమౌళి ఇటీవల మృతి చెందాడు. కాగా, బాధిత కుటుంబాన్ని ములుగు ఎమ్మెల్యే సీతక్క మంగళవారం పరామర్శించి, రాజమౌళి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సీతక్క మాట్లాడుతూ బాధిత కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని అన్నారు. ఆమె వెంట జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్, గొల్లపల్లి రాజేందర్‌గౌడ్, మండల అధ్యక్షుడు పాలడుగు వెంకటకృష్ణ, కొంపెల్లి శ్రీనివాస్‌రెడ్డి, నాగేందర్‌రావు, శ్రీకాంత్, సోమయ్య, భిక్షపతి, నాగమణి, జయమ్మ, లక్ష్మి తదితరులు ఉన్నారు.

సమస్యలు వెంటనే పరిష్కరించాలి

● భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య


రాస్తారోకో చేస్తున్న ఎమ్మెల్యే వీరయ్య, ఆశ వర్కర్లు

వెంకటాపురం(కె) : ఆశ వర్కర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని భద్రాచలం ఎమ్మెల్యే పోదెం వీరయ్య అన్నారు. మంగళవారం ఆయన మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆశ వర్కర్లు చేపట్టిన సమ్మె శిబిరాన్ని వీరయ్య సందర్శించారు. అనంతరం ఆశ వర్కర్లతో కలిసి రోడ్డుపై బైఠాయించి రాస్తారోకోలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఆశ వర్కర్ల సమస్యలను పరిష్కరించకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఆశవర్కర్ల సమ్మెకు పూర్తి మద్దతు ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో వెంకటాపురం పీఏసీఎస్ చైర్మన్ చిడెం మోహనరావు, వైస్ ఎంపీపీ సయ్యద్ హుస్సేన్, ఎంపీటీసీ గార్లపాటి రవి, సీఐటీయూ మండల కార్యదర్శి కట్ల నర్సింహాచారి తదితరులు ఉన్నారు.

నల్లబ్యాడ్జీలతో ఉపాధ్యాయుల నిరసన


ఎస్ఎస్ తాడ్వాయి : నల్లబ్యాడ్జీలతో నిరసన తెలుపుతున్న ఉపాధ్యాయులు


కన్నాయిగూడెంలో..

ఎస్ఎస్ తాడ్వాయి : ఉపాధ్యాయులకు 15 శాతం మధ్యంతర భృతి ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. 5శాతం మధ్యంతర భృతి ప్రకటనకు నిరసనగా తాడ్వాయి ఆశ్రమ పాఠశాలలో టీఎస్‌యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు మంగళవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయ, ఉద్యోగ సంఘాలు నిరాశపడే విధంగా కేవలం 5 శాతం మధ్యంతర భృతి ప్రకటించడంతో పాటు, కనీసం సంఘాల సంప్రదింపులు లేకుండా ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం ఉపాధ్యాయులు, ఉద్యోగులను కలవరానికి గురిచేస్తోందన్నారు. ప్రభుత్వం 3 డీఏలను కరువు భత్యం రూపంలో 10 శాతం ప్రకటన చేయాల్సి ఉండగా, ప్రభుత్వం పునరాలోచన చేసి 15 శాతం ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు పాపారావు, నాయకులు ఈసం బుచ్చయ్య, రూప్‌సింగ్, గొంది రాంచందర్, రవీందర్, పాపారావు, నాగమణి, సీతమ్మ, చంద్రకళ, స్వరూప, విజయ, జ్యోతి, లక్ష్మి, వనిత, పాల్గొన్నారు.

5 శాతం ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలి

కన్నాయిగూడెం : సీఎం కేసీఆర్ ప్రకటించిన 5 శాతం ఐఆర్‌ను వెనక్కి తీసుకోవాలని మండల కేంద్రంలోని గిరిజన ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంతోష్ అన్నారు. మంగళవారం పాఠశాలలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. ఉపాధ్యాయ, ఉద్యోగులకు 20 శాతం ఐఆర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు రావల్సినా, పెండింగ్‌లో ఉన్న పీఆర్సీ, డీఏలు విడుదల చేయాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకన్న, జవహర్‌లాల్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

పౌష్టికాహారం తప్పనిసరి



కాటారం: గర్భిణులు, బాలింతలు, చిన్నారులు పోషక విలువలతో కూడిన ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని ఐసీడీఎస్ సీడీపీఓ రాధిక సూచించారు. మండలంలోని గంగారం సెక్టార్ అంగన్‌వాడీ కేంద్రంలో పోషణమాసంలో భాగంగా మంగళవారం పోషకాహార కార్యక్రమం నిర్వహించారు. కూరగాయలు, ఆకుకూరలు, చిరుధాన్యాలు, కోడి గుడ్లు, తదితర పోషకాలతో ప్రదర్శన నిర్వహించారు. చిన్నారులకు అక్షరాభ్యాసం, అన్నప్రాసన, గర్భిణులకు సీమంతాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ మాట్లాడుతూ.. స్థానికంగా లభించే కూరగాయలు, చిరుధాన్యాలు, ఆకుకూరల్లో అనేక పోషకాలు ఉంటాయని వాటిని క్రమం తప్పకుండా తినాలని పేర్కొన్నారు. రక్తహీనత తగ్గించి సంపూర్ణ ఆరోగ్యవంతులను చేయడంలో పోషకాలు ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. గర్భిణులు, బాలింతలు సరైన పోషకాలు తీసుకుంటేనే పిల్లలు పూర్తి ఆరోగ్యంగా ఉంటారని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ తెప్పెల దేవేందర్‌రెడ్డి, సూపర్‌వైజర్ వీణ, అంగన్‌వాడీ టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

అసాంఘిక శక్తులతో జాగ్రత్తగా ఉండాలి


గ్రామస్తులతో మాట్లాడుతున్న ఎస్సై అశోక్

వెంకటాపురం(కె) : అసాంఘిక శక్తులతో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై అశోక్ అన్నారు. మండల పరిధిలోని మల్లాపురంలో సీఆర్‌పీఎఫ్ సిబ్బంది సివిల్ పోలీసులతో కలిసి మంగళవారం కమ్యూనిటీ కాంటాక్ట్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో సమావేశం ఏర్పాటు చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వాటి పరిష్కారానికి ఉన్నతాధికారుల దృష్టికి తీసుకు వెళ్తనన్నారు. గ్రామంలోని అపరిచిత వ్యక్తులు ఎవరైనా వస్తే వారి సమాచారాన్ని పోలీసులుకు అందించాలన్నారు. సమాచారం ఇచ్చిన వ్యక్తుల వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు. సివిల్ పోలీసులు, సీఆర్‌పీఎఫ్ సిబ్బంది ఉన్నారు.

అర్హులందరికీ 'దళితబంధు' ఇవ్వాలి

మహాముత్తారం : అర్హులందరికీ దళితబంధు పథకం వర్తింపజేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు పుల్యాల రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని యామన్‌పల్లి ప్రధాన కూడలివద్ద దళిత మహిళలతో కలిసి ఆయన నిరసన వ్యక్తం చేశారు. అర్హులైన దళిత మహిళలకు కేటాయించకుండా అనర్హులకు కేటాయించారని ఆరోపించారు. అర్హులైన ఎస్సీలకు దళితబంధు ఇవ్వకుండా అధికార పార్టీ నాయకులు అధికారులతో కు మ్మక్కై అనర్హులకు కేటాయించారని వాపోయారు. ఇప్పటికైనా ప్రభుత్వం, అధికారులు అర్హులకు దళితబంధు కేటాయించాలని కోరారు.

నెరవేరిన బస్టాండ్ కల

● నిధులు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ
● హర్షం వ్యక్తం చేస్తున్న మండలవాసులు


కొలతలు తీస్తున్న ఆర్టీసీ అధికారులు

మంగపేట : మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ నిర్మాణానికి ప్రభుత్వం రూ.51లక్షల నిధులు కేటాయించింది. రాష్ట్రంలోని ముఖ్య పట్టణాలతో పాటు హైదరాబాద్, వరంగల్ నుంచి ఆంధ్రప్రదేశ్‌లోని గుంటూరు, రాజమండ్రి, విజయవాడ, విశాఖపట్టణాలు ఇతర ప్రాంతాల నుంచి ప్రయాణికులు వస్తుంటారు. నిత్యం పదుల సంఖ్యలో బస్సులు రాకపోకలు సాగించే మండల కేంద్రంలో బస్టాండ్ లేకపోవడంతో 50 ఏళ్ల క్రితం నుంచి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. డీఎంఎఫ్ గ్రాంట్ నుంచి రూ.51లక్షలు కేటాయిస్తు కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్టీసీకి ప్రొసీడింగ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో ఆర్టీసీ ఏఈ పాషా, మంగపేట ఆర్టీసీ కంట్రోలర్ శంకర్ బస్టాండ్ ఏర్పాటుకు కేటాయించిన స్థలంలో కొలతలు ప్రారంభించడంతో మండలవాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ సందర్భంగా పలువురు బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మండల కేంద్రంలో బస్టాండ్ నిర్మాణం చేపట్టాలన్న సంకల్పంతో పలువురు నాయకులు 2017లో అప్పటి మంత్రి చందూలాల్‌కు వివరించి ఎంపీడీఓ కార్యాలయం పక్కన ఆర్టీసీకి అప్పగించిన 39 గుంటల స్థలంలో తాత్కాలికంగా బస్‌షెల్టర్ ఏర్పాటుకు రూ.ఐదు లక్షలు మంజూరు చేయించారు. బస్ షెల్టర్ నిర్మాణానికి నిధులు సరిపోవని ఆర్టీసీ అధికారులు ముందుకు రాకపోవడంతో నేటి వరకు బస్టాండ్ నిర్మాణం పనుల పురోగతి అక్కడితో నిలిచిపోయిందన్నారు. ఇటీవల మంత్రి హరీష్‌రావు ములుగు పర్యటన సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ నాయకులు, మంత్రి తదితరులు బస్టాండ్ నిర్మాణానికి నిధుల మంజూరు కోసం తీవ్రంగా కృషి చేశారన్నారు. బస్టాండ్ నిర్మాణానికి కృషి చేసిన బీఆర్ఎస్ నాయకులకు మండల ప్రజల తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

'ఆధార్'కు తప్పని తిప్పలు

● ఈ-కేవైసీకి ఇబ్బంది పడుతున్న ప్రజలు
● పట్టించుకోని అధికారులు


రేషన్ షాపు వద్ద వేలిముద్రలు పడక ఇబ్బంది పడుతున్న ప్రజలు

వెంకటాపురం(కె) : అన్ని సేవలకు ఆధార్ కార్డే ఆధారమైంది.. కానీ మండలంలో ఆధార్ సేవలు లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మండలవాసులు ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు అధికారులు కొన్ని రోజులు మాత్రమే కేంద్రాలను ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేశారు. ప్రస్తుతం ఆధార్ అప్‌డేట్ కేంద్రాన్ని తొలగించారు. దీంతో మండల ప్రజలు అవస్థలు పడుతున్నారు.

అప్‌డేట్‌కు 60 కిలో మీటర్లు వెళ్లాలి

మండలంలోని 18 గ్రామ పంచాయతీల పరిధిలోని ప్రజలు ఆధార్ కార్డు అప్‌డేట్ చేసుకునేందుకు 60 కిలో మీటర్ల దూరం వెళ్లాల్సి వస్తోంది. మంగపేట, లేదా తాడ్వాయి మండలాలకు వెళ్లేందుకు ఇబ్బంది పడుతున్నారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆయా మండల కేంద్రాల్లో పడిగాపులు పడాల్సి వస్తోందని మండలవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రోజంతా పని వదిలేసి, ఖర్చులు భరిస్తూ తిప్పలు పడుతున్నామని చెబుతున్నారు. వృద్ధులు తమ ఆధార్ కార్డు అప్‌డేట్ కోసం అంతదూరం వెళ్లాలంటే అవస్థలు తప్పటం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి మండలంలో ఆధార్ అప్ డేట్ కేంద్రాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు చేపట్టాలని ప్రజలు కోరుతున్నారు.

ఇబ్బంది పడుతున్నాం..



మండలంలో ఆధార్ నమోదు కేంద్రం లేక తీవ్ర ఇబ్బంది పడుతున్నాం. రేషన్ కార్డు ఈ-కేవైసీ చేసుకునేందుకు వేలిముద్రలు పడక పోవటంతో ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని చెప్పారు. కానీ మండలంలో ఆధార్ కేంద్రం లేక అప్‌డేట్‌కు 60 కిలోమీటర్ల దూరం వెళ్లాల్సి వస్తుంది.

\- పాయం రాణి, చొక్కాల

ఆధార్ కేంద్రం ఏర్పాటు చేయాలి



మండలంలో ఆధార్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాలి. ఆధార్ అప్‌డేట్ చేసుకునేందుకు ఇబ్బందులు పడుతున్నాం. పది రోజుల నుంచి రేషన్ కార్డు ఈ-కేవైసీ చేసుకునేందకు తిరుగుతున్న, కావడం లేదు. ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలని చెబుతున్నారు. మంగపేట, తాడ్వాయి మండలాలకు వెళ్లాలంటే అవస్థలు తప్పటం లేదు. అధికారులు మండలంలో అధార్ కేంద్రం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలి.

\- దుర్గం రామారావు, వాడగూడెం

'అర్హులకు అందని సంక్షేమ పథకాలు'


సమావేశంలో మాట్లాడుతున్న పల్లికొండ యాదగిరి

మంగపేట : మండలంలో అర్హులైన పేదలకు ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలు అందడంలేదని కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు పల్లికొండ యాదగిరి ఆరోపించారు. పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన గృహలక్ష్మి, దళిత బంధు పథకాలు అర్హులైన లబ్ధిదారులకు అందడం లేదని బీఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి ఇష్టం వచ్చిన వారికి, పార్టీ నాయకులు, కార్యకర్తలకు ఇస్తున్నారని ఆరోపించారు. ఆయా పథకాల కోసం మీసేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవాలని చెప్పి ప్రజలను ఆర్థికంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. దరఖాస్తు చేసుకున్న పేదలను కాదని వారికి ఇష్టమైన వారికి మంజూరు చేసే నాయకులు ప్రజలకు ఎందుకు దరఖాస్తు చేసుకోవాలని చెప్పారని ఈ విషయంపై ప్రభుత్వ అధికారులు, బీఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పాలన్నారు. ములుగు నియోజకవర్గంలో అన్ని వర్గాల వారికి సేవలందిస్తున్న ఎమ్మెల్యే సీతక్కను కొందరు రాజకీయ కోణంలో విమర్శించడం సరైంది కాదన్నారు. సమావేశంలో కాంతారావు, వెంకటేశ్వర్లు, తిరుపతి, జయరాజ్, రాజారత్నం, సంపత్, హరికృష్ణ, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

చిరువ్యాపారులకు గొడుగుల పంపిణీ


గొడుగులు పంపిణీ చేస్తున్న నాయకులు

కాళేశ్వరం: మహదేవపూర్ మండలం కాళేశ్వరంలో సర్పంచ్ వసంత మోహన్‌రెడ్డిలు చిరువ్యాపారస్తులకు మంగళవారం గొడుగులను పంపిణీ చేశారు. పెద్దపల్లి జెడ్పీచైర్‌పర్సన్ పుట్ట మధుకర్ ఆదేశాలతో పంపిణీ చేసినట్లు తెలిపారు. వారి వెంట ఎంపీటీసీ మమత, నగునూరి రమేష్, దేవస్థానం ధర్మకర్త రాంరెడ్డి, మాజీ ధర్మకర్త ఓగేష్, సురేష్, రేవెల్లి రాకేష్, జమీల్, ఇమ్రాన్, రాజయ్య,సంతోష్, సతీష్ ఉన్నారు.